


ఈ నెల ప్రత్యేకంలో దాశరధి గారి గురించిన వ్యాసం చాలా సమగ్రంగా ఉంది. దాశరధిగారు సినీ కవిగానే చాల మందికి తెలుసు (ఇప్పటి తరానికి తెలీక పోయినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు). ఆయన కవితా రీతుల్లో ఇంత లోతు ఉన్నదని ఈ వ్యాసం చదివాకే తెలిసింది.

*కె.వసంత ప్రకాష్*

*ఫీనిక్స్, అరిజోనా*

దాశరధిగారి పై గొల్లపూడిగారు వ్రాసిన వ్యాసం మినీ సిద్ధాంత వ్యాసం లాగా ఉంది. ఆయన కవితారీతుల్లోని అనేక కోణాల్ని నిష్పక్షపాతంగా విశ్లేషించారు. ముఖ్యంగా వారి గురించి వ్రాసిన 'కవితను మనసారా చిమ్మడం తప్ప కవితను అమ్మడం తెలీని మనిషి' అన్న వాక్యం చదివి మనసు చెమ్మగిల్లింది. తెలుగు భాషని ఖూనీ చేస్తూ నాలుగు లైన్లు గెలికేసి సినీకవులుగా చెలామణి అవుతూ, చలవరాతి మేడల్లో సేదదీరే ఆధునిక రచయితలు 'నీవు రావు..నిదుర రాదు..నిలిచిపోయే ఈ రేయి..' లాంటి ఒక్క సున్నితమైన భావాన్ని పాటగా వ్రాయగలరా?

*చిత్తలూరి వెంకటేశ్వర రావు*

*విజయనగరం*

గొల్లపూడి మారుతి రావుగారు  నటుడనీ, రచయితనీ తెలుసుకానీ కవితా రీతుల్ని కూడా ఇంత సవివరంగా, సహేతుకంగా, సాధికారకంగా  విశ్లేషించగలరని ఈ నెల కౌముదిలోని వ్యాసం చదివాకే తెలిసింది. ఇంత మంచి వ్యాసాన్ని సేకరించి అందించిన మీకు అభినందనలు.

*అర్జా కృష్ణపియ*

*న్యూ హేవెన్, కనెక్టికట్*

ఈ నెలతో ముగిసిన 'వస్తాను నేస్తం' ముగింపు పూర్తిగా సినిమాటిక్‌గా ఉంది. చివరలో కిరణ్‌ప్రభగారి జ్ఞాపకాలు చదివాక గానీ ఇది 20 సంవత్సరాల క్రిందటి నవల అని తెలియలేదు. ఇన్ని నెలలూ మాకు ఆరోగ్యకరమైన కలక్షేపాన్నిచ్చిన 'వస్తాను నేస్తం..' రచయిత శ్రీధర గారికి కంగ్రాట్స్.

*ఠాకూర్ రంజన్ సింగ్*

*విజయవాడ*

వస్తాను నేస్తం సీరియల్ ఐపోగానే వెంటనే కౌముది గ్రంథాలయంలో ఉంచడం మా అభిరుచుల పట్ల మీకున్న సంపూర్ణమైన అవగాహనకి నిదర్శనం. అందుకే 'కౌముది'కి ఇంతగా ఫాన్స్‌మి ఐపోతున్నాం నెల నెలా! 'కౌముది'లో ఇక ముందు కూడా ఇలానే మంచి కుటుంబ కథా నేపథ్యాలున్న నవలలు సీరియల్స్ గా వస్తాయని ఆశిస్తున్నాము.

*పెమ్మరాజు సుబ్రహ్మణ్యం*

*న్యూజెర్సీ*

గొల్లపూడి గారి 'వెన్నెల కాటేసింది' నెల నెలా మమ్మల్ని కాటు వేస్తోంది. ప్రేమ, ఆకర్షణ, స్నేహం, పరిచయం..ఇలాంటి వాటి మధ్యనున్న పలుచని తెరలు తెలియని ఆ లేత వయసులో యువతీ యువకుల మధ్య జరిగే సంఘటనలని అతి సున్నితంగా చిత్రించారు రచయిత. ఎప్పుడెప్పుడు కొత్త సంచిక వస్తుందా అని ఎదురుచూడ్డం..'వెన్నెల కాటేసింది' చదవగానే 'అయ్యో అప్పుడే ఐపోయిందా..' అని నిట్టూర్చడం..! ఇదీ మా పరిస్థితి.

*కొట్టి బుజ్జిబాబు*

*పాలకొల్లు*

అగస్టు నెల పత్రిక చదివాను. అందులో ముఖ్యంగా నాకు నచ్చిన రచయిత సూర్యదేవర రామ్మోహన రావు గారి రచన జూలై నుంచీ ఇస్తున్నారు. అప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. వారి నవల 'అహో విక్రమార్క' చదివి అతని అభిమానినయ్యాను. ఆ నవల గురించి ఎంత వ్రాసినా తక్కువే ఔతుంది. రామ్మోహన్ రావు గారు ఆ నవలకోసం ఎంత కృషి చేశారో స్వాతి పత్రికలో బాక్స్ రూపంలో చదివాను. ఇంకా గుర్తుంది. వారి మరికొన్ని నవలల నేపథ్యాన్ని ప్రచురిస్తున్న కౌముదికి ధన్యవాదాలు

*నాయుడు రమణ*

*బొబ్బిలి, విజయనగరం జిల్లా*

సెల్ ఫోన్ల తోనూ, ఎస్.ఎమ్.ఎస్ లతోనూ క్షణాల మీద 'యు లవ్ మి ఆర్ నాట్' అని తేల్చేసుకుంటున్న ఈ తరం వారికి 'వెన్నెల కాటేసింది' సిల్లీగా అనిపిస్తుందేమో కానీ, ఒకనాటి మృదు మధుర సంబంధాలని చవి చూసిన మా తరానికి మాత్రం 'వెన్నెల కాటేసింది..' మళ్ళీ కాలాన్ని ఐదు దశాబ్దాలు వెనక్కి తిప్పేస్తోంది.! గ్రేట్ జాబ్ గొల్లపూడి గారూ...!

*చక్కా లక్ష్మీ కుమారి*

*ఆన్ ఆర్బర్, మిచిగన్*

'కిటికీలో ఆకాశం..' లో కేరక్టరైజేషన్ బావుంటోంది. ప్రతి పాత్రా తమ స్వభావాన్ని ప్రతి సన్నివేశంలోనూ ప్రతిబింబించడమే కాక దాన్ని కన్సిస్టెంట్‌గా నిలబెట్టుకోవడం, ఆ విధంగా కథని, సంభాషణల్నీ నడిపించడంలో రచయిత నూటికి నూరు శాతం మార్కులు సంపాదించారు.

*వాస్తు సత్యవతి*

*సింగపూర్*

‘కిటికీలో ఆకాశం‘ మంచి విజువల్ సబ్జెక్టు. ఎవరైనా టి.వి. సీరియల్ గా తీస్తే బాగా ప్రేక్షకాదరణ పొందుతుంది.

*రమణా రావు అరిపిరాల*

*హైదరాబాదు*

స్వాతిగారి ‘పడమట సూర్యోదయం‘ సీరియల్ ఏ భాగానికి ఆ భాగం బావుంటోంది. కానీ థ్రెడ్ మిస్ ఔతోందేమో ననిపిస్తోంది. ఈ భాగాలన్నింటినీ కలిపి కథకి ఒక పరిపూర్ణత సమకూరుస్తారని ఆశిస్తూ మిగతా భాగాల కోసం ఎదురు చూస్తుంటాం.

*కె.ఎస్.పాండ్యకుమార్*

*ఖర్గపూర్*

I have been receiving a lot of appreciation for the August story from my family members ( they all went back to our native place and became very nostalgic) as well as our acquaintances. My youngest uncle forwarded this story to a few of his friends from the same village and knew my grandfather very well. They were overwhelmed with emotions; these people knew me as a baby then and are very happy to note that I could connect generations. I thought of sharing this with you while thanking you and Kanthi garu for all the encouragement.

***Regards,***
***Dr.Vedula Subhadra***
***Bangalore***

‘శివాని‘ సీరియల్ నవల తాపీగా పెద్ద మలుపులు, హడవిడి లేకుండా సాగుతోంది.

*వి.వి.దీక్షితులు*

*కెనడా*

‘చావు తప్పితే చాలు.‘ నెల నెలకీ సస్పెన్స్ బిగిస్తోంది. ఈ నవల ఇంకా ఎన్ని నెలలు వస్తుంది? దీని తర్వాత కొమ్మూరి గారి నవలలు ఇంకేవైనా ప్రచురిస్తారా? ఎదురు చూస్తుంటాము.

*యలమంచి సుధారాణి*

*లాంగ్ బీచ్, కాలిఫోర్నియా*

మీరు నెలనెలా ప్రచురిస్తున్న యండమూరిగారి ‘పాపులర్ రచనలు చేయడం ఎలా?‘ చాలా ఉపయోగకరంగా ఉంటోంది. హైస్కూల్లో మాస్టారు ఏదో సబ్జెక్టు బోధించినట్లుగా మంచి రచనలు చెయ్యడానికి కావలసిన లక్షణాలని అరచేతిలో అరటిపండు వొలిచి పెట్టినట్లు వివరిస్తున్నారు. చాలా సార్లు ఏదో రాసేస్తాం కానీ ఒక కథ వెనుక, సీరియల్ వెనుక ఇంత థీరీ ఉండాలని ఈ వ్యాసాలు చదువుతుంటేనే తెల్సింది. యండమూరి గారికి కృతజ్ఞతలు.

*పాలకోడేటి రఘుబాబు*

*సికింద్రాబాద్*

ఈ నెల కౌముదిలోని ఆకెళ్ళ శివప్రసాద్ గారి 'ఒదిగిన మహా సముద్రం' కథ అద్భుతంగా ఉంది. కథ మొదటి వాక్యంతోనే ఒక విధమైన ఉత్సుకతని రేకెత్తించారు. ఇందులోని దీక్షితులు పట్టుదల, సంతృప్తిని గమనించాక ఆ పాత్ర అంటే ఎంతో అసూయ వేసింది. జీవితంలో తృప్తిని నిర్వచించుకుని అలానే బ్రతకటం, ఎండమావుల వెంబడిపడి కొట్టుకుపోకుండా ఉండడం..ఎంతమందికి చేతనౌతుంది?

*దేవి రమణిమణి*

*ఐడాహో*

Thank You for publishing the articles by my Mother and me.
I'm thrilled to see the printed version and nice work with the photos too.
Lot of my acquaintances are contacting me after reading it.
Kudos to Koumudi and to you! There are tons of people around reading Koumudi.

***Bunch of Thanks!***

***Deepthi Kanuparthi***

'ఒదిగిన మహా సముద్రం' ఒక్కసారి ఆలోచనలని మా వూరి వైపు మళ్ళించింది. సుఖవంతమైన జీవితం కోసం మాతృదేశానికి దూరంగా ప్రవాస జీవితం. ఇందులో తృప్తి వుందా? ఆత్మ వంచన లేకుండా ఒప్పుకోగలమా? ఈ కథ చదివాక ఆత్మ పరిశీలన అవసరమనిపించింది.

*గోపరాజు రవీంద్రనాథ్*

*బెల్ వ్యూ, సియాటిల్*

జలంధర గారి 'శిలా తపస్విని' అద్భుతమైన శైలితో సాగింది. గ్రాండ్ కానియన్ దృశ్యాలకి వేదాంతాన్ని జోడించిన విధానం రచయిత్రి ప్రతిభకి నిదర్శనం. ఇంత మంచి కథ అందించిన మిమ్మల్నీ అభినందిస్తున్నాం.

*లక్ష్మీ సుకన్య*

*గుంటూరు*

You are maintaining the deadlines so perfectly.

***kudos.***

***Jagan, Andhrajyothy, Hyderabad***

'అతడు..ఆమె' బాలి గారి కథ చదువుతుంటే ఆ నెరేషన్ అంతా ఒకప్పటి భారతి పత్రికలోని కథలని తలపించింది. పెద్ద మలుపులు లేకపోయినా కథలోని దృశ్యాలని కళ్ళముందు నిలబెట్టగలిగిన బాలి గారి ప్రావీణ్యత వారికి రచయితగా కూడా మంచి మార్కులు తెచ్చిపెట్టింది.

*గంగరాజు బసవపూర్ణయ్య*

*మినియాపోలిస్*

బాలి గారిని బొమ్మలతో బాటు కథలు వ్రాయడం కూడ కొనసాగించవలసిందిగా మా కోరిక. చేయితిరిగిన రచయితల స్థాయికి ఏ మాత్రం తీసిపోకుండా వ్రాశారు 'అతడు..ఆమె' కథని.

*రావెల కామేశ్వరి*

*విశాఖపట్నం*

ఈ నెల కౌముదిలో ప్రచురించిన 'అనగనగా మంచి కథ' పెద్దగా బావుండలేదు. చాలా ఎమెచ్యూరిష్ గా అనిపించింది. క్రిందటి నెలలోనే వేటూరిగారి మహోత్తుగ తరంగం లాంటి కథని చదివి ఇంకా ఆ జ్ఞాపకాలు చెరగక ముందే, ఇంకెంత మంచి కథ అందిస్తారో అనుకుంటుంటే 'కాలువ' అనే చాలా సాదాసీదా కథని అందించారు. అపుడప్పుడూ ఇలాంటివి సహజమేనేమో కానీ మరి మీరు పెట్టిన అంచనాలు అలా వున్నాయి కాబట్టి వాటికి తగ్గకుండా ఉండే రచనలు ఎన్నుకోవడం మీదే బాధ్యత.

*వల్లూరి కె.మూర్తి*

*అదిలాబాద్*

This month Koumudi is good. congrats. This does not mean last month's is average. This month it is superb.
Have a wonderful day,

Yours sincerely

Veeren., Hyderabad

ఆగస్టు 'మొదటి సినిమా'లో మీరు వ్రాసిన వెంకట్ కూచిపూడిగారి కథ చాలా ఆసక్తికరంగా సాగింది. మీ మధ్య సంభాషణ ఎన్ని గంటలు సాగిందో కానీ మీరు వ్రాసిన విధానం మాత్రం వెంకట్ గారే పక్కన కూర్చుని అన్నీ విశదంగా చెప్పినట్లుంది.

*సిరిపురపు దేవానంద్*

*కోల్‌కటా*

ఈ నెల కౌముదిలో వెంకట్ కూచిపూడిగారి కథ చదివాక మరో సారి సినీ రంగంలోని అనుభవాలు ఎంత విచిత్రంగా ఉంటాయో తెలిసింది. ఆయన రెండు సినిమాలు సరిగా ఆడక పోయేసరికి ఎవరో కొత్త యువకుడు, అనుభవం ఎక్కువ ఉన్నట్లు లేదు అనుకునే వాళ్ళం. కానీ ఆయన కథ చదివాక సినీ రంగంలో ఆయన కున్న అనుభవం, పరిచయాల గురించి తెలుసుకుని ఆశ్చర్యపోయాము.

*సత్యవోలు ప్రియాంక*

*చెంబూరు, ముంబాయి*

రమణి గారి 'కాలమ్ దాటని కబుర్లు' లో సమకాలీన సమస్యని చక్కగా విశ్లేషించారు. నిజంగానే టి.వి. సీరియల్స్ లోని స్త్రీ పాత్రలని చూస్తుంటే ఆడవాళ్ళంటే భయమేస్తోంది. సబ్జెక్ట్ ని హిలేరియస్ డీల్ చేసిన పద్ధతి కూడా చాలా బావుంది.

*మాచెర్ల విజయలక్ష్మి ,సిడ్నీ, ఆస్ట్రేలియా*

క్రిందటి నెలలోని తానా మహాసభలకి వెళ్ళలేదన్న దిగులుని చిట్టెన్ రాజు గారు తీర్చేశారు. ఆయన అనుభవాలే మావీ అనుకుని కడుపుబ్బా నవ్వుకున్నాం. గురూ గారూ..ఇలానే మీరు ప్రతి సభకీ వెళ్ళాలనీ, మాకు బోలెడన్ని హాస్యం కబుర్లు చెప్పాలనీ మీకు విన్నవిస్తున్నాం.

*రాచబత్తుని శేషేంద్ర కుమార్*

*అట్లాంటా*

శ్రీనివాస్ ఫణి కుమార్ గారు 'టేకిట్ ఈజీ ' అంటున్నా తేలిగ్గా తీసుకోలేక పోతున్నాం. చాలా చోట్ల మమ్మల్ని మేము ఒక సారి అద్దంలో చూసుకుని ఈ కథలో ఉన్నది మనం కాదు కదా అనుకోవాల్సి వస్తోంది. అమెరికాలోని తెలుగు వారి మధ్యతరగతి లైఫ్ లోని సంఘటనలని చక్కగా వ్రాస్తున్నారు.

*ఎ.వి.ఎస్.శేషగిరి రావు*

*హ్యూస్టన్, టెక్సస్*

♣ ♣ ♣